'గణనాథుడి'కి నిరుద్యోగ జేఏసీ వినతి

చిక్కడపల్లి: ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని నిరుద్యోగ జేఏసీ నేత రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని గణనాథుడికి నిరుద్యోగ జేఏసీ నేత రవీందర్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిందన్నారు. దీనికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ నోటిఫికేషన్‌లు విడుదల చేసేలా కరుణించాలని లంబోధరునికి పూజలు చేశామన్నారు. నోటిఫికేషన్‌లు విడుదల చేయకపోతే రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు విక్రమ్, రవి, లోకేష్, నర్సింగ్, అమర్, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్యాత్మతీర్థ స్వామి ఆశీర్వాదం

కాచిగూడ: చాతుర్మాస దీక్షల సందర్భంగా కాచిగూడలోని ఉత్తరాది మఠంలో మధ్వాచార్య శ్రీసత్యాత్మతీర్థ స్వామిని శుక్రవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం అందజేశారు.

నియామకం

కాచిగూడ: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మద్దెల రాయప్పను నియమించినట్లు సమితి జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు. మద్దెల రాయప్ప తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల భవిష్యత్‌కు గొడ్డలి పెట్టులాంటి వర్గీకరణను రద్దు చేయకపోతే బతుకు లేదన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బాధితులైన 58 ఎస్సీ కులాలల దళిత ప్రజలను కలిసి వారి మద్దతు కూడగడతామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు.

బీసీల డిమాండ్ల సాధనలో ముందుండాలి

కాచిగూడ: బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఉప్పు విజయ్ కుమార్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ శుక్రవారం ఆర్.కృష్ణయ్యను కలిసి పూల బోకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు కోసం జరిగే పోరాటంలో యువత ముందుండాలని ఆర్.కృష్ణయ్య సూచించారు.

వరద ప్రభావిత రాష్ట్రాలను కేంద్రం ఆదుకోవాలి

కవాడిగూడ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకుండా వరద ప్రభావిత రాష్ట్రాలకు వెంటనే నిధుల అందించి ఆదుకోవాలని ఆప్ రాష్ట్ర కన్వీనర్ డా. దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వ తాలిబాన్ పాలిత ఆఫ్ఘనిస్తాన్‌కు సహాయం పంపుతూ సొంత పౌరులకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని ప్రకటించడంలో విఫలమవ్వడం దురదృష్టకరమని అన్నారు. దోమలగూడలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరద ప్రభావిత రాష్ట్రాలను ఆదుకోవాలని గోడపత్రికను ఆవిష్కరించారు.

కలెక్టర్ ముట్టడిని విజయవంతం చేయాలి

ముషీరాబాద్: వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటి మహిళలకు పింఛన్ పెంచేందుకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన నిర్వహించే జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గండి కృష్ణమాదిగ కోరారు. శుక్రవారం మోహన్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, వీహెచ్‌పిఎస్, సీహెచ్‌పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి పెన్షన్ డబ్బులు పెంచుతామని హామీ ఇచ్చి 21 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు చేయూత, ఆసరా పెన్షన్‌లు పెంచలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గజ్జల రాజశేఖర్, నాయకులు ఎల్లయ్య, నర్సింగ్‌రావు, మధు తదితరులు పాల్గొన్నారు.

రైల్లో బ్యాగు చోరీ

కాచిగూడ: రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలి బ్యాగు చోరీకి గురైన సంఘటనపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... నారాయణగూడ ప్రాంతానికి చెందిన మైత్రి చటర్జీ (48) అజంతా ఎక్స్‌ప్రెస్ రైల్లో కాచిగూడకు రావడానికి నాగర్‌సోల్‌లో రైలు ఎక్కారు. రైలు ముత్కేడ్ వద్దకు రాగా చూసుకునే సరికి బ్యాగు కనిపించలేదు. బ్యాగులో రెండు సెల్‌ఫోన్లు, రూ.8వేల నగదు, ఐడీకార్డులు ఉన్నాయి. బాధితురాలు కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నాందేడ్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధం



నెక్లెస్ రోడ్డులో విధుల్లో శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసులు

● పోలీసు భారీ బందోబస్తు ● నిఘా నేత్రాల నడుమ ఊరేగింపులు ● మొబైల్ క్రేన్ల ఏర్పాటు



ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన భారీ క్రేన్లు

బంజారాహిల్స్: గత పది రోజుల నుంచి భక్తుల పూజలందుకున్న గణనాథులు శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నారు. ఇందుకోసం అటు మండపాల నిర్వాహకులు, ఇటు పోలీసులు, జీహెచ్‌ఎంసీ ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించే దిశలో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో పాటు పోలీసులు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వెస్ట్‌జోన్ పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, పంజగుట్ట, ఎస్ఆర్‌నగర్, మధురానగర్, బోరబండ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 1906 విగ్రహాలు ఏర్పాటు చేయగా ఇప్పటికే 60 శాతం విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. శుక్రవారం 269 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఆఖరి రోజైన శనివారం 553 విగ్రహాలు నిమజ్జనం కానుండగా ఈ మేరకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తుండగా జీహెచ్‌ఎంసీ తగిన సౌకర్యాలు కల్పిస్తున్నది. జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్, హెచ్‌ఎండీఏ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే శోభాయాత్ర జరిగే రూట్‌మ్యాప్‌లను తయారు చేసిన పోలీసులు ఆ మేరకు పికెటింగ్‌లు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జన శోభాయాత్ర సకాలంలో సజావుగా ముందుకు సాగేందుకు వీలుగా పోలీసులు తగిన బందోబస్తు ప్రణాళికను రూపొందించుకున్నారు. అదనపు బలగాలను మోహరించారు. పికెట్లు, పుషింగ్ పార్టీలు, మొబైల్ పార్టీలు, మొబైల్ క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నారు. శోభాయాత్ర జరిగే రూట్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జనాలలో ప్రభుత్వ, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు ఎన్‌సీసీ క్యాడెట్లు, స్కౌట్స్ కూడా పాల్గొంటున్నారని పోలీసులు తెలిపారు.

జీఎస్టీ సరళీకరణ పారదర్శక పాలనకు నిదర్శనం



రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు



ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ అమృత



ఇందిరాపార్కు చౌరస్తాలో పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ జి.రచనశ్రీ

కేంద్ర ప్రభుత్వ పారదర్శక పాలనకు జీఎస్టీ సరళీకరణ నిదర్శనమని బీజేపీ నేతలు అన్నారు. జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పేదలకు అత్యవసర వస్తువులపై జీఎస్టీని ఎత్తివేశారన్నారు. సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులకు ఎంతో ఉపశమనంగా ఉందన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజలకు దసర, దీపావళి పండుగ బోనంజలా ఉంటాయనడంలో సందేహం లేదన్నారు. ప్రధాని మోదీ 'పంచరత్న'పథకంలో భాగంగా జీఎస్టీని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించడం ప్రజలకు వరమని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే ప్రధాని మోదీ ధ్యేయమని కార్పొరేటర్ జి.రచనశ్రీ అన్నారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

ముషీరాబాద్: విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు వరించింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రవీంద్ర భారతీలో జరిగిన కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొ. గుండు మల్లికార్జున్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవార్డు అందజేశారు. అలాగే మరో అవార్డు లభించిన బోటనీ విభాగం అసోసియేట్ ప్రొ. పద్మజ ఉన్నత విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తమ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులకు ఉత్తమ అవార్డులు రావడం ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ ప్రభు తెలిపారు.



సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ప్రొ. మల్లికార్జున్

విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలి

కాచిగూడ: విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి కేంద్రమంత్రి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఆయన సత్కరించారు. అనంతరం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది.. గురువులే నవ సమాజ నిర్మాతలు.. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రుల తర్వాత స్థానం ఉపాధ్యాయులదేనన్నారు. దేవుడు అన్నిచోట్ల ఉండడు కాబట్టే ఉపాధ్యాయులను సృష్టించి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంతో పాటు అభివృద్ధి పథంలో పయనించేలా ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లను ఉపాధ్యాయుల మీద నమ్మకంతోనే పాఠశాలలకు పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు. ఉపాధ్యాయ వృత్తి విత్రమైందని కొనియాడారు. అదేవిధంగా జోన్ వ్యాప్తంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు



కవాడిగూడ: రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచంద్రరావు అన్నారు. నేటి బాలలను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురువులేని విద్యకు గుర్తింపు లేదన్నారు. విద్యార్థులకు విద్యనందించేందుకు కష్టపడుతున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేత శివ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్‌గౌడ్, రాజశేఖర్ రెడ్డి, పూసరాజు, ఎం.రమేష్‌రాం, జి. వెంకటేష్, సలంద్రి దిలీప్‌యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సుప్రీంకోర్టు తీర్పు - తీరుతెన్నులు'పై సదస్సు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పౌర హక్కుల సంఘం, తెలంగాణ, అఖిలభారత ప్రజా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో 'పౌర హక్కుల నేత డా. రామనాథం వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం సల్వా జుడుంపై 'సుప్రీంకోర్టు తీర్పు - తీరుతెన్నులు'అనే అంశంపై సదస్సు జరిగింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ సదస్సులో సురేష్‌కుమార్ మాట్లాడుతూ... దేశంలో జరుగుతున్న పరిణామంలో భాగంగా ఉపరాష్ట్రపతి పోటీ అనేది ప్రధాన ఎజెండాగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండీ కూటమి నిలబెట్టిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పట్ల కేంద్రమంత్రి అమిత్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ఆయన సుప్రీం కోర్టు జడ్జీగా ఉన్నప్పుడు ఇచ్చిన తీర్పును వక్రీకరిస్తూ మావోయిస్టు సమర్థకుడిలా తీర్పు చెప్పాడని అనడం సరికాదన్నారు. వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ... న్యాయవ్యవస్థలో సుదీర్ఘకాలం పనిచేసి ఎన్నో గొప్ప తీర్పులు ఇచ్చిన సుదర్శన్‌రెడ్డిపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సరైంది కాదన్నారు. బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక అణిచివేత ధోరణి పెరిగిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాది డి.సురేష్‌కుమార్

గణపతి బప్పా మోరియా

గజానన యూత్ అసోసియేషన్ మండపంలో భక్తులు



దోమలగూడలోని తాళ్లబస్తీలో..



వివేక్‌నగర్ మండపంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ నేతలు ఎ.వినయ్‌కుమార్, పూసరాజు, నర్సింగ్



ముషీరాబాద్‌లో వినాయకుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మూషిక వాహనం..



నల్లకుంట స్ట్రీట్ నం.13లో గణనాథుడి పూజలో భక్తులు

పటేల్‌నగర్‌లో జరిగిన పూజలో ఎమ్మెల్యే కాలేరు



అంబర్‌పేటలో అన్నదానం చేస్తున్న గౌతంరావు



మారుతినగర్‌లో వినాయకుడి వద్ద కాలనీవాసులు



మోదక ప్రియం!



అశోక్‌నగర్‌లో రూ.2,5,0116కు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న కార్తీక్



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతికి పుష్పయాగంలో భక్తులు

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణేష్ మండపాల వద్ద విశేష పూజలు నిర్వహించి విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు. దీంతో కాలనీలు, బస్తీలు ఊరేగింపులతో సందడి వాతావరణం నెలకొంది.


– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



పూజలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో బబ్లూ సింగ్



గగన్‌మహల్‌లోని రూ.1.27లక్షలకు దక్కించుకున్న రామకృష్ణ



నిమజ్జనోత్సవంలో బీజేయూఎస్ కేంద్ర సభ్యులు వినయ్‌కుమార్



బాగ్‌అంబర్‌పేటలో గణేష్ వేడుకల్లో బీజేయూఎస్ ప్రతినిధులు



వేడుకల్లో అంబర్‌పేట కాంగ్రెస్ నేతలు



జైస్వాల్ గార్డెన్‌లో..



వినాయకుడి పూజలో పాల్గొన్న ఎంవీ ప్రసాద్



నింబోలిఅడ్డలో కాచిగూడ ఏసీపీ హరీష్‌కుమార్



చెప్పల్‌బజార్‌లో.. బీఆర్ఎస్ నేతలు



బర్కత్‌పురలో..



నాగమయ్యకుంటలో అన్నదానం చేస్తున్న నగేష్‌ముదిరాజ్